RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 18 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 89



2 లో

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల

# పొగాకు కు గిట్టుబాటు ధర కల్పించాలి

### - పొగాకు బోర్డు సందర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



అగ్ని న్యూస్, ఒంగోలు (ఏప్రిల్ 17):

పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి, కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, పొగాకు బోర్డు సూపరింటెండెంట్ ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పొగాకు వలన రైతులు చాలా నష్టపోతున్నారని వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, పెట్టుబడులు ఎక్కువగా ఖర్చు చేశారని తగిన గిట్టుబాటు ధరలు ఏర్పాటు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన రైతు భరోసా కేంద్రాల ద్వారా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర అధికంగా ఉండేదని, ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం పొగాకు కొనుగోలుకు ప్రైవేటు వ్యవస్థను తీసుకువచ్చి రైతులకు తీవ్ర నష్టం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే పొగాకు రైతుల కోసం ఉద్యమాలకు సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల ఎంపీపీ మోర బోయిన మురళీ కృష్ణ,జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు,మాజీ జెడ్పీటీసీ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోర శంకర్ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, గోలమారు చెన్నారెడ్డి, ఏలూరు సంజీవరెడ్డి, వైయస్సార్సీపి యువత రమణారెడ్డి, తాతిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి, పొగాకు రైతులు పాల్గొన్నారు.

# రామ రామ ఇదేమి చోద్యం..!

## మీ పేరునే బెల్టు షాపు లా..?

### - బెల్ట్ షాపు ల నిర్వహణలో ఘర్షణలు..!!







అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 17): నియోజకవర్గం లోని త్రిపురాంతకం మండలంలో గల మిట్టపాలెం గ్రామంలో బెల్ట్ షాపుల ఏర్పాటు విషయంలో ఒకే కుటుంబానికి చెందిన పలువురు మధ్య ఘర్షణ చెలరేగింది. ఊట్ల కుటుంబానికి చెందిన పలువురు బెల్ట్ షాపులు ఏర్పాటులో ఒకరిపై ఒకరు 2 లో

### పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా

# అన్ని స్థాయిల అధికారులు కృషి చెయ్యాలి

- ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీలకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలి
- మహిళల భద్రతకు ప్రాధాన్యత నిచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించండి
- మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థులు, ప్రజల్లో విరివిగా అవగాహన చేయండి
- ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్ట ప్రకారం చర్యలు
- జిల్లాలోని పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ ఏ.ఆర్ దామోదర్






అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 17): కేసులు సులువుగా చేధించేందుకు సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా ఎస్పీ దామోదర్ పిలుపు ఇచ్చారు. గురువారం పట్టణం లోని సౌజన్య ఫంక్షన్ హాలు లో జిల్లా లోని పోలీసు అధికారులతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఎఫ్ ఎస్ ఎల్ డైరెక్టర్ ఐజి బాలరాజు, జిల్లాలో జరిగిన నేర సమీక్ష సమావేశమును జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో సిసిటిఎన్ఎస్ ద్వారా పర్యవేక్షించారు. నేరాలు చేదించుటకు సాంకేతికతను అందిపుచ్చుకోనేందుకు ఆయన పలు సూచనలు తెలియజేశారు.సాంకేతికను బాగా ఉపయోగించుకొని జిల్లా మంచి పురోగతి సాధించిందని జిల్లా ఎస్పీ దామోదర్ ని అభినందించారు. అనంతరం ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ న్యాయం కోసం 2 లో

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల

మొదటి పేజీ తరువాయి ....

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 17): మార్కాపురం శాసన సభ్యులు కందుల నా రాయణ రెడ్డి, తిరుమలలోని శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్ లో అసెంబ్లీ అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంచనాల కమిటీ ఇతర సభ్యులతో కలిసి పాల్గొ న్నారు.

## రామ రామ ఇదేమి చోద్యం..!

### మీ పేరునే బెల్టు షాపు లా..?

మొదటి పేజీ తరువాయి ....

దాడులు చేసుకున్నారు.దాడులలో పలువురు గాయపడ్డారు.వివరాలు ఇలా ఉన్నా యి. గ్రామంలో ప్రత్యేక బెల్ట్ షాపు ఏర్పాటు జరుగుతుంది. ఈ క్రమంలోనే గ్రామా నికి చెందిన ఒక వర్గం(శ్రీరామనవమి సందర్భంగా రెండు లక్షల పైచిలుకు పాటను పాడి ఉన్నారు. పాట పాడినవారు మరుసటి సంవత్సరం శ్రీరామనమి వేడుక సంద ర్భంగా ఖర్చు మొత్తం వారే బరాయించవలసి ఉంటుంది. పాటలు జరిగాయి, బెల్ట్ షాపు ల ఏర్పాట్లు జరిగాయి. కానీ ఆ పంచాయతీలో మరో వర్గానికి చెందినవారు బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న వారు ఇటువంటి కార్యక్రమాలు ఎలా చేపడుతారు అంటూ వారిని ప్రశ్నించారు.దీనిపై ఇరువురి మధ్య వాగ్వివాదం,అనం తరం రాళ్ల దాడులు, పోలీస్ పికెటింగ్ దాకా వెళ్ళింది. దాడులలో ఒకే సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ముఖ్యంగా గాయపడి న వారికి రాజకీయ రంగు పులమడం దారుణంగా ఉందని మిట్టపాలెం ప్రాంత ప్ర జానీకం తెలియజేస్తున్నారు. బెల్ట్ షాపుల ఏర్పాటు జరిగింది, అందుకు సంబంధించి అధికారులు సైతం ఆమోదం తెలిపి ఉన్నారు. నవమి సందర్భంగా పాట పాడిన వారిని కాదని గ్రామానికి చెందిన మరొక వర్గం షాపులు ఏర్పాటు చేయడం ...ప్ర శ్నించిన తమపై దాడులకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అని క్షతగాత్రులు అంటున్నారు. ఈ దాడుల నేపథ్యంలో ఎక్సైజ్ పరిధిలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా జరుగుతున్న వాస్తవం తేటతెల్లమైంది. సర్కిల్ పరిధిలోప్రతి చోట బెల్టు షాపుల ఏ ర్పాటు జరిగి ఉంది. సర్కిల్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో బెల్ట్ షాపులకు అనుమ తి సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని,ఆ ప్రాంత ప్రజ లు అంటున్నారు.ఇప్పటికైనా బెల్ట్ షాపులను నియంత్రించాలని ప్రజానీకం కోరుతు న్నారు. గాయపడిన క్షతగాత్రులను నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెంపట్ట ణానికి తరలించారు. వారికి ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్నారు. పోలీసులు కేసు న మోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు డా క్టర్ మన్నే రవీంద్ర ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. ఈ విషయమై పోలీసులతో చర్చించారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు కృషి చెయ్యాలి

మొదటి పేజీ తరువాయి ....

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయంచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్టేషన్ పరిధిలో నమోదైన గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసు లు, మహిళలపై నేరాలు, శారీరక నేరాలు, ప్రాపర్టీ నేరాలు, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, ఎన్బీడబ్ల్యు,ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎల్, పెండింగ్ సిసిటిఎన్ఎస్,ఎంసీఆర్ కేసుల పరిష్కారం కోసం ఏ విధమై న చర్యలు తీసుకోవడం జరిగింది, మొదలైన అంశాలపై పోలీస్ అధికారులతో సమీక్షించి, పోలీస్ అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు.దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపించి వాటి సంఖ్యను తగించేలా కృషి చేయాలన్నారు. ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులను త్వరితగతిన తెప్పించుకుని పరిష్కరించాలని ఆదేశించా రు. అలాగే ఎన్బీడబ్ల్యు వారెంట్స్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామ సందర్శన తప్పనిసరిగా చేయాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు.కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు అందుబాటులో టెక్నాలజీ తో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని సూచించారు. చెడు నడతకల వారి పట్ల చట్టప రంగావ్యవహరించడంతో పాటు వారిపై నిరంతరం నిఘా ఉంచాలని, ఎక్కువ నేరాలకు పాల్పడే వారి పై పీడీ యాక్ట్ ప్రతిపాదనలు పంపించాలని, బాలికలు, మహిళల కేసుల్లో అలసత్వం వహించకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పాఠశాలలు,కళాశాలలు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించాలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నిరంతరం వాహనా లు తనిఖీలు నిర్వహించాలని, ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితు లను పట్టుకోడానికి, దొంగిలించబడిన సొత్తును రికవరీ చేయుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చెయ్యాలని, జైలు రి లీజ్ మానిటరింగ్ ద్వారా పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, దొంగతనాలు, దోపిడీల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ చేస్తూ, నైట్ బీట్స్ బలోపేతం చేసి తనిఖీలు నిర్వహించాలన్నారు. నేర నియంత్రణ లో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని, గుట్కా, మట్కా, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసి కఠిన చ ర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శక్తి కాల్స్ పై వెంటనే స్పందించాలని అధికారులకు సూచించారు.పోలీస్ అధికారు లు, సిబ్బంది క్రమ శిక్షణతో మెదులుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు.ఈ నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిఎస్పీలు శ్రీనివాసరావు, లక్ష్మి నారాయణ,సాయి ఈశ్వర్ యశ్వంత్, నాగరాజు, రమణ కు మార్, ఎస్బీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర,డిసిఆర్బీ సీఐ దేవ ప్రభాకర్, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## సాంకేతిక లోపంతో నిలిచిపోయిన లారీ

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 17): గిద్దలూరు లోని గాంధీ బొమ్మ వద్ద గురువారం ఓ లారీ సాంకేతిక లోపంతో ని లిచిపోయింది. దీంతో అటువైపు నుంచి వెళ్లే వాహనాలన్నీ పోలీస్ స్టేషన్ రోడ్డు మీదుగా వెళ్తుండడంతో పట్టణంలో ట్రాఫిక్ రద్దీ నెలకొంది. బ్రిటన్ స్ట్రీట్ ద్వారా వచ్చే పెద్ద వాహనాలన్నీ పట్టణంలో నుంచి వస్తుండడంతో పాదచారులు, చిన్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. లారీ డ్రైవర్, క్లీనర్ లారీలో తలెత్తిన సాంకేతిక లోపాన్ని పరిష్కరించే పనిలో ఉన్నారు.



## కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్టు

### - పొంచి ఉన్న ప్రమాదం

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 17): గిద్దలూరు పట్టణం లోని రైల్వే స్టేషన్ రోడ్డులో మసీదు ఎదురుగా ఎండిపోయిన చెట్టు కూలేందుకు సిద్ధంగా ఉంది. చెట్టు కూలితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బంగారు బాల్యం ప్రాజెక్టు జిల్లా నోడల్ ఆఫీసర్ గా గిరిధర శర్మ



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 17): జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బంగారు బాల్యం ప్రాజెక్టుకు, జిల్లా నోడల్ ఆఫీసర్ గా రాచర్ల మండల విద్యాశాఖ అధికారి వి గిరిధర శర్మ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ ను మర్యాద పూర్వకంగా కలిశారు.వీరు జిల్లా స్థాయి వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయం తో బడి ఈడు గల బాలలకు సంబంధించిన అంశాలైన బాల కార్మికులు, బాల్యవివాహాలు, బడి వ ానిన పిల్లల వివరాలు, పోషకాహార లోపం గల పిల్లలు, జననము, ఆధార్ సంబంధిత సమస్యలు, పిల్లలు ఎదుర్కొంటున్న లైంగిక పీడన చర్యలు వంటి సమస్యల పట్ల, జిల్లా వ్యాప్తంగా బాధ్యతలు నిర్వహించవలసి ఉంటుంది. వీరి నియామకం పట్ల పలువురు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్ పుట్టినరోజు వేడుకలు




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్17):జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ జన్మదిన సందర్భంగా మార్కాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం మార్కాపురం పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ అసోసియేషన్ మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి అనంతరం భోజన సదుపాయం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేరూరు రమేష్, షేక్ ఖాసిం వలి, బోనగిరి ఏడుకొండలు, షేక్ తాజ్బున్, షేక్ హుస్సేన్, నిసనం పాపయ్య,డి ఖాసిం, దుమ్మని చందు,మస్తాన్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతి గృహానికి స్థల కేటాయింపు లో పునరాలోచించాలి



**- వాకర్స్ అసోసియేషన్**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 17): పట్టణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహ నిర్మాణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో కాకుండా మరొక చోట నిర్మించాలని కోరుతు తహశీల్దార్ పులి శైలేంద్ర కుమార్, ఎంపీడీఓ బి. శ్రీనివాసులు లను, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి హెడ్ మాస్టర్ ను గురువారం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, పట్టణ ప్రజలు కలిసి విన్నవించారు.యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చాలా పెద్ద క్రీడామైదానం కలదనీ, విద్యార్థుల శారీరక దారుఢ్యం పెంచుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి, విద్యార్థుల మానసిక ఉల్లాసానికి, ప్రశాంతతకు అలాగే పట్టణంలోని ప్రజలు ఉదయం సాయంత్రం వాకింగ్ ట్రాక్ గా క్రీడా ప్రాంగానాన్ని ఉపయోగించుకునే వాళ్ళు, అయితే ఇప్పుడు అక్కడ బాలికల వసతి గృహాన్ని నిర్మించడం వలన,ఇటు హైస్కూల్ విద్యార్థులకు,వాకింగ్ ట్రాక్ గా ఉపయోగించుకుంటున్న పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందనీ కావున అధికారులు ఈ విషయం మీద తగిన శ్రద్ద తీసుకొని విద్యార్థులకు పట్టణ ప్రజలకు,చదువుకుంటున్న బాలికలకు ఇబ్బంది కలగకుండా మంచి వాతావరణంలో బాలికల వసతి గృహాన్ని నిర్మించాలని కోరారు. ఎక్కడైతే కస్తూర్బా బాలికల కళాశాలను నిర్మించారో ఆప్రదేశానికి సమీపంలో ఉన్న స్థలాన్ని పరిశీలించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు.




## పౌష్టికాహారం... ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన అవసరం

**- సీడీపీఓ సుశీల దేవి**

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 17): పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహారం, ఆరోగ్యంపై సి డి పి ఓ బి. సుశీలదేవి ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల బ్లడ్ పర్సంటేజ్, ఎత్తు-బరువు వంటి వివరాలు పరీక్షించారు. రక్తహీనత ఉన్న బాలికలకు ఐరన్ టాబ్లెట్లు పంపిణీ చేశారు.అలాగే, పౌష్టికాహారం గురించి, వ్యక్తిగత పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నెలసరిలో పాటించవలసిన పరిశుభ్రతా చర్యలు, వాటి మంచి చెడులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై సదస్సు ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఇంట్లో అందుబాటులో ఉన్న పదార్థాలతో పౌష్టికాహారాన్ని ఎలా తయారు చేసుకోవచ్చో ప్రాక్టికల్ డెమో ద్వారా వివరించారు. దీని ద్వారా పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ చూపించాలని అధికారులు పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం బాలికల్లో ఆరోగ్యంపై చైతన్యం తీసుకురావడంలో స్ఫూర్తిదాయకంగా నిలిచింది.స్కూల్ ఉపాధ్యాయులు, ఐసిడిసి సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## వక్ఫ్ బిల్లుకు మద్దతు పలికిన కూటమికి నూకలు చెల్లినట్లే



– వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్

అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్17): ముస్లిం సమాజానికి చేటు చేసేలా కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికిన టీడీపీ, జనసేన పార్టీలకు రాష్ట్రంలో నూకలు చెల్లినట్లేనని వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సమాజంలో వస్తున్న వ్యతిరేకతే దీనికి నిదర్శన మన్నారు. ముస్లింలకు అన్యాయం చేసిన టీడీపీ, జనసేన పార్టీలకు ఇపుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలు కూడా నమ్మే పరిస్థితి లేదన్నారు.ఈ రోజు ముస్లింలకు అన్యాయం చేసిన వారు రేపు తమకు అన్యాయం చేసే ప్రమాదం ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు భావిస్తున్నాయని, ఈ అభిప్రాయం ఇపుడిపుడే ఈ వర్గాల్లో మొదలవుతోందన్నారు. ఇక ఏపీలో కూటమి సర్కార్ కు నూకలు చెల్లినట్లేనని చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోవు ప్రతి ఎన్నికల్లో కూటమి సర్కార్ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. వచ్చేది వైసీపీ ప్రభుత్వమని, అది మరో పాతికేళ్ల వరకు సుస్థిరంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ముస్లింలకు వైసీపీ వ్యతిరేకమని కొంతమంది దుష్ప్రచార ప్రయత్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కానీ వక్ఫ్ బిల్లు చట్ట సవరణకు వ్యతిరేకంగా కోర్టుకెళ్లిన వైసీపీ నాయకత్వం ముస్లిం సమాజంపట్ల తమకున్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించు కొందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలతోపాటు మెజార్టీ జనం అంతా వైసీపీ వైపే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. మరోసారి వైసీపీ కి అన్ని వర్గాలు పట్టంకడతాయని ఆయన స్పష్టంచేశారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా వినుకొండ మమత



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఏప్రిల్ 17): గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా వినుకొండ మమత నియమితులయ్యారు. ముండ్లపాడు గ్రామంలో నివాసం ఉంటున్న వినుకొండ మమత ఇటీవల కూటమి ప్రభుత్వం నామినేట్ పదవుల భర్తీకి శ్రీకారం చుట్టిందీ. అందులో భాగంగా మమతకు పదవి దక్కడంపై ఆమె ఆనందం వ్యక్తం చేస్తుంది. ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖమంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి లకు వినుకొండ మమతతో పాటు ఆమె భర్త వినుకొండ చిన్న కృతజ్ఞతలు తెలిపారు.

## బెజవాడ ఇంద్రకీలాద్రిపై భారీ చోరీ..




అగ్నిన్యూస్,విజయవాడ(ఏప్రిల్17): బెజవాడ ఇంద్రకీలాద్రిపై హైదరాబాద్‌కు చెందిన భక్తులు నిలువుదోపిడీకి గురయ్యారు. కారులో ఉంచిన 272 గ్రాముల బంగారం చోరీకి గురైంది.ఘాట్ రోడ్డు ఓంకారం టర్నింగ్ పాయింట్ వద్ద కారులో ఉంచిన 25 కాసుల బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. హైదరాబాద్ నుంచి అమలాపురంలో జరిగే పెళ్లికి వెళ్తూ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు దర్శనం పూర్తి చేసుకుని వచ్చేసరికి నగలు మాయం అయ్యాయి.దుర్గగుడిలో అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల నగలు చోరీకి గురైన ఘటనపై వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. ఈ క్రమంలో కొండపై సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వెలుగు చూసింది.కారులో ఉన్న లగేజీ ఎలా ఉన్నది అలాగే ఉండగా ఆభరణాలు ఉన్న బ్యాగ్ మాత్రం మాయమైంది. మొత్తం 272 గ్రాముల బంగారం చోరీకి గురైన ఘటనపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ రాజేంద్ర నగర్ ప్రాంతానికి చెందిన స్థిరాస్తి వ్యాపారి అచంట దుర్గారావు మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి అమలాపురంలో జరగనున్న పెళ్లికి హాజరయ్యేం దుకు కారులో వచ్చారు.అమలాపురం వెళ్లే దారిలో దుర్గమ్మను దర్శనం చేసుకుందామని ఘాట్ రోడ్డు మీదుగా కొండపైకి వచ్చారు. ఘాట్ రోడ్డు ఓంకారం మలుపు వద్ద కారును పార్కింగ్ చేసి దర్శనానికి వెళ్లారు. వారు క్యూ లైన్లలోకి వెళ్లిన సమయం అమ్మవారికి నివేదన చేసే సమయం కావడంతో దర్శనం నిలిపేశారు. దీంతో వారంతా క్యూలైన్లలో రెండు గంటల పాటు ఉండి పోవాల్సి వచ్చింది.కారు ఎక్కువ సేపు పార్క్ చేసి ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తి డోర్ అద్దం కూడా పగలకొట్ట కుండా తలుపులు తెరిచి కారు లోపల ఉన్న బంగారు ఆభరణా లను అపహరించాడు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని బాధిత కుటుంబం సభ్యులు చెబు తున్నారు.కారు డోర్ తాళం వేయడం మరిచిపోవడంతో చోరీ జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

### పని చేయని సీసీటీవీలు..

దుర్గగుడి ప్రాంగణంలో భారీ చోరీ జరిగినట్లు సమాచారం అందడంతో పోలీస్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రైం డీసీపీ తిరుమలేశ్వరరెడ్డి, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో వేలి ముద్రలను క్లూస్ సిబ్బంది సేకరించారు. ఈ క్రమంలో దుర్గ గుడిపై భద్రతా వైఫల్యాలు వెలుగు చూశాయి.

### పనిచేయని సీసీ కెమెరాలు

టీటీడీ తర్వాత ఏపీలో అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే దుర్గగుడిపై భద్రతా వైఫల్యం వెలుగు చూసింది. ఘాట్ రోడ్డులో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయని విషయం వెలుగు చేసింది. వీటి నిర్వహణకు భారీగా ఖర్చు చేస్తున్నా ఉపయోగం మాత్రం లేకుండా పోయింది.ఘాట్ రోడ్డు ఓంకార మలుపు వద్ద సీసీ కెమెరాలు గత కొంతకాలంగా పని చేయడం లేదని పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలను పర్యవేక్షించేందుకు గతంలో ప్రత్యేకంగా సిబ్బంది ఉండేవారు. వన్‌టౌన్ పోలీసులు, దేవస్థానం సెక్యూరిటీ, ఎస్‌పిఎఫ్ ఉద్యోగులు సమన్వయంతో సీసీ కెమెరాలను పర్యవేక్షించేవారు. ఆలయ పరిసరాల పర్యవేక్షణ బాధ్యత తమది కాదంటే తమది కాదని ఎవరికి వారు తప్పుకోవడంతో ఈ పరిస్థితి వచ్చింది.దుర్గగుడిలో జరిగే ప్రతి ఉత్సవంలో పెత్తనం చేసే పోలీసులు ఆలయ భద్రత విషయాన్ని మాత్రం విస్మరించడం విమర్శలకు దారి తీస్తోంది. ఆలయ వ్యవహారాల్లో వేలు పెడుతూ అసలు బాధ్యతలు మాత్రం గాలికొదిలేశారనే ఆరోపణలు విజయవాడ పోలీసులపై ఉన్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## పనిచేసే వయసు లో పనిలేని వారు కోటిన్నర మంది..!

**- ఏపీలో ఇంటింటి సర్వే లో విస్తుపోయే వాస్తవాలు**

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)పనిచేసే వయసులో పనిలేని వాళ్లు రాష్ట్రంలో కోటిన్నర మంది ఉన్నట్లు ప్రభుత్వం నిర్వహించిన ఇంటింటి సర్వేలో వెల్లడైంది. సచివాలయాల ఉద్యోగులు గత నెలలో నిర్వహించిన సర్వేలో ఈ విషయాలను గుర్తించారు. 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది వివరాలను ఉద్యోగులు తెలుసుకున్నారు. ఇందులో 52.69 లక్షల మంది ఏదో ఒక పని చేస్తున్నట్లు తేల్చారు. జిల్లాల్లో నిర్వహించిన సర్వేలో గుర్తించిన ఏ పనీ లేనివారు రాష్ట్రం మొత్తం మీద 1కోటి 56 లక్షల 50వేల 617 మంది ఉన్నారు. అనకాపల్లి జిల్లాలో 5లక్షల 43వేల 406 మంది, అనంతపురం జిల్లాలో 7లక్షల 24 వేల 16 మంది, అన్నమయ్య జిల్లాలో 5లక్షల 22వేల 604 మంది, బాపట్ల జిల్లాలో 5లక్షల 17వేల 823 మంది, చిత్తూరు జిల్లాలో 6 లక్షల 10వేల 517 మంది ఉన్నారు. ఇక కోనసీమ జిల్లాలో 6లక్షల 17వేల 590 మంది, తూర్పుగోదావరి జిల్లాలో 5 లక్షల 36వేల 141 మంది, ఏలూరు జిల్లాలో 6 లక్షల 37వేల324 మంది, గుంటూరు జిల్లాలో 5 లక్షల 86 వేల100 మంది, కాకినాడ జిల్లాలో 6లక్షల 49వేల 36 మంది, కృష్ణా జిల్లాలో 4 లక్షల 20వేల 748 మంది, కర్నూలు జిల్లాలో 7లక్షల 62వేల 161 మంది, నంద్యాల జిల్లాలో 5వేల 91వేల 800 మంది, ఎన్టీఆర్ జిల్లాలో 5లక్షల 99వేల 636 మంది వరకు ఉన్నారు.పల్నాడు జిల్లాలో 5లక్షల 87వేల 609 మంది, పార్వతీపురం మన్యం జిల్లాలో 3లక్షల 38వేల 718 మంది, ప్రకాశం జిల్లాలో 7లక్షల 137 మంది, నెల్లూరు జిల్లాలో 7లక్షల 48వేల 772 మంది, సత్యసాయి జిల్లాలో 6లక్షల 17వేల 317 మంది, శ్రీకాకుళం జిల్లాలో 7లక్షల 56వేల 789 మంది, తిరుపతి జిల్లాలో 6లక్షల 46వేల 484 మంది ఏ పనిలేని వారున్నట్లు సర్వేలో తేలింది. విశాఖ జిల్లాలో 5లక్షల 56వేల వంద మంది ఉన్నారు. విజయనగరం జిల్లాలో 6లక్షల 93వేల 335 మంది, పశ్చిమ గోదావరి జిల్లాలో 5లక్షల 68వేల 445 మంది, వైఎస్సార్ జిల్లాలో 6లక్షల 28వేల 396 మంది, అల్లూరి జిల్లాలో అత్యల్పంగా 4లక్షల 89వేల 613 మంది ఉన్నారు. పని లేని వారిని గుర్తించిన ప్రభుత్వం వారందరికీ నచ్చిన రంగంలో నైపుణ్యాలు పెంచుకునేలా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. విద్యార్హతలు ఉన్న వారికి ఇళ్ల నుంచే పని చేసుకునేలా వివిధ సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని ప్రభుత్వం భావిస్తుంది.

## ఏలూరు గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు





అగ్నిన్యూస్,పొదిలి(ఏప్రిల్17): మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏలూరు గ్రామములో ధర్మవరపు సుబ్బారెడ్డి 68 సం.ల వ్యక్తి డెంగ్యూ జ్వరంతో మృతి చెందారు. దీంతో జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.గురువారం నాడు జిల్లా మలేరియా అధికారి వారి సిబ్బంది ఏలూరు గ్రామాన్ని సందర్శించి చనిపోయిన వ్యక్తి వివరాలు తెలుసుకొని గ్రామంలో పారిశుధ్య కార్యక్రమంఫ్రైడే డ్రైడే, వెక్టార్ కంట్రోల్,ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధుల గూర్చి తగుచర్యలు చేపట్టవలసిందిగా తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డా.సుగుణ కుమార్, హెల్త్ సూపర్వైజర్స్, శానిటరీ ఇన్స్పెక్టర్,మేల్ అసిస్టెంట్స్, పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్,యం ఎల్ పి ఎస్, ఏ ఎన్ యం లు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు..అసాంఘిక కార్యకలాపాల కట్టడి..ట్రాఫిక్ క్రమబద్దీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

## - జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్




అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్27): నేరాలు,అసాంఘిక కార్యకలాపాల కట్టడి,ట్రాఫిక్ క్రమబద్దీకరణకు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు.గురువారం మార్కాపురంలోని సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు కొమరోలు మండలం,పురుషోత్తంపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ముత్యాల రామిరెడ్డి అనే వ్యక్తి మరియు పీసీ పల్లి మండలం, లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన బద్దల రత్నారెడ్డి ( కాంట్రాక్టర్) జిల్లా ఎస్పీకి అత్యాధునిక సాంకేతికత కూడినడి జే ఐ ఎయిర్ 3ఎస్ డ్రోన్ కెమెరాలను అందచేశారు.జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్పూర్తితో పోలీస్ శాఖకు డ్రోన్‌లను బహుకరించడం అభినందనీయ మన్నారు. డ్రోన్ లను కొమరోలు,పీసీపల్లి పోలీస్ స్టేషన్లకు జిల్లా ఎస్పీ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీని వినియోగించి, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు/నిశిత ప్రాంతాలను, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయలు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగు తుందని,ముఖ్య కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు.

తోటి సిబ్బందికి స్పూర్తిగా నిలుస్తూ మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలి కొమరోలు పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల కొరకు ప్రజలకు సీసీ కెమెరాలు మీద కొమరోలు కానిస్టేబుల్ శివరామకృష్ణ అవగాహన కల్పించి ఆ పోలీస్ స్టేషన్ పరిధిలో 14 సీసీ కెమెరాలు  ఏర్పాటు చేయించారు. జిల్లా ఎస్పీ  కానిస్టేబుల్ శివరామకృష్ణను అభినందించి ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పి ఈశ్వర్ సాయి యశ్వంత్, కనిగిరి సీఐ ఖాజావలి, గిద్దలూరు సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై జై నాగరాజు, పీసీ పల్లి ఎస్ఐ కోటయ్య, ముత్యాల రామిరెడ్డి కుటుంబ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి, రత్నారెడ్డి బంధువులు అంజిరెడ్డి గ్రామ సర్పంచ్ మాలకొండయ్య సిబ్బంది పాల్గొన్నారు.



# కిశోరి బాలికలకు రక్త పరీక్షలు







## – పౌష్టిక ఆహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం
## – సీడీపీఓ నీలోఫర్

అగ్నిన్యూస్,బేస్తవారిపేట (ఏప్రిల్17): బేస్తవారిపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం బెస్తవారిపేట కస్తూరిబా స్కూల్లో కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ షేక్ నీలోఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరీ బాలికలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని అన్నారు.అలాంటి ఆహారాన్ని తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తెలిపారు అధిక పోషక విలువలు గల మిల్లెట్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వాటిని వాడడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ యుక్త వయసులో పిల్లలు రక్తహీనతకు గురి కాకుండా పండ్లు,ఆకుకూరలు ఐరన్ కలిగిన ఆహార పదార్థాలు, మిల్లెట్స్ ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు.అనంతరం బాలికలకి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, సి హెచ్ ఓ, ఎం ఎల్ హెచ్ పి లు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## పొన్న వాహనం పై విహరించిన చెన్నకేశవ స్వామి



అగ్ని న్యూస్,మార్కాపురం(ఏప్రిల్ 17): పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి.వేడుకల్లో భాగంగా శుక్రవారం తెలతెలవారుతుండగ స్వామివారు పొన్న వాహనంపై నుంచివ మురళీ కృష్ణుని అలంకరణ లో భక్తులను అనుగ్రహించారు. పొన్న వృక్షమంటే కల్ప వృక్షమని అర్థం.కల్పవృక్షంపై నుంచి స్వామివారిని దర్శించుకొని భక్తులు తరించారు సకల కోరికలను తీర్చు కల్పవృక్షం శక్తి సామర్థ్యాలను భగవానుడు అనుగ్రహించడం పొన్నవాహనసేవలో అనుగ్రహించడం ఎంతో ప్రీతికరమైందని,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు తెలిపారు. ఉభయదారులు గా వేముల సుబ్బారావు దంపతులు,వేముల ప్రసాద్ దంపతులు వ్యవహరించారు. కార్యక్రమాలు కమిటీ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాధం, సభ్యులు ఆలంపల్లి శ్రీనివాస్, బొంతల సుధీర్, ఈఓ గొలమారు శ్రీనివాసరెడ్డి ల పర్యవేక్షణ లో జరిగాయి.



# ప్రత్యేక పోలీసు బలగాలు, డ్రోన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ లతో విస్తృత తనిఖీలు

## - మార్కాపురంలో పోలీసుల అలజడి



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 17): మార్కాపురం పట్టణం నందు మొత్తం 28 ప్రదేశాలలో ప్రకాశం జిల్లాకు చెందిన 155 మంది పోలీసు అధికారులు మరియు 600 మంది సిబ్బందితో కలసి, ప్రత్యేక పోలీస్ బలగాలు స్పెషల్ పార్టీ, స్వాట్ టీం, 30 డ్రోన్ కెమెరాలు, డాగ్ స్క్వాడ్ బృందాలు విస్తృతమైన తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో, రహదారులపై వాహనాలు, పలు ఇళ్లల్లో, శివారు ప్రాంతాల్లో, పాత నేరస్తుల ఇళ్లలలో, చెడు నడతకలిగిన వారు, గంజాయి అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్ యాప్స్, కిరాణా షాప్ లలో, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు మరియు అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించారు. ఈ తనిఖీలో ప్రధాన ప్రదేశలలో వాహన తనిఖీలు చేసి సరైన రికార్డు, డ్రైవింగ్ లైసెన్స్ లేని మోటార్ సైకిళ్లు మరియు ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మోటార్ సైకిళ్ళు కు సంబంధించి సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్, నెంబర్ ప్లేటు సరిగా లేకపోవడం, ఇన్సూరెన్స్ లేకపోవడం మరియు వాహనం నడిపే వ్యక్తి కి డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం వంటి వివిధ రకాల వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలో రికార్డులు సరిగా లేని పలు మోటార్ సైకిల్ మరియు ఇతర వాహనాలను స్వాధీనం చేసుకున్న వాటిని సంబంధిత పోలీసు స్టేషన్లకు తరలించారు. లాడ్జీలను, డార్మెట్స్ తనిఖీ చేసి,కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీసి, అనుమానిత వ్యక్తులని ప్రశ్నిస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా జిల్లా పోలీసులు పటిష్టమైన నేర నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. పోలీస్ అధికారులు చెడునడత గల వారి యొక్క జీవనాధారం మరియు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన యెడల చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా మరియు ప్రజల యొక్క భద్రతను కల్పించుటకు ఈ తనిఖీలు నిరవ్వహించడం జరిగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ తనిఖీల్లో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరుతున్నామన్నారు. ఈ తనిఖీల్లో ముఖ్య ఉద్దేశ్యం అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలు ప్రవేశించకుండా నిరోధించటానికి, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను అడ్డుకోవడం, నేరస్తులను గుర్తించడం మరియు పట్టుకోవడమని, వాహనాల తనిఖీల ద్వారా సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించడం మరియు తగు చర్యలు తీసుకోవడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పొందించడమన్నారు. అదే విధంగా మార్కాపురం పట్టణం బాగా విస్తరించటం వలన అసాంఘిక కార్యకలాపాలు,మట్కా, క్రికెట్ బెట్టింగ్, గంజాయి వంటిపై జిల్లా ఎస్పీ, ప్రత్యేక దృష్ట్యా సారించి మార్కాపురం పట్టణం మొత్తం జల్లెడ పట్టి ఈ తనిఖీలు నిర్వహించటం జరిగిందని, ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలు రానున్న రోజుల్లో కూడా కొనసాగుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజల భద్రత, నేర నియంత్రణ దృష్ట్యా ఈ తనిఖీలు నిర్వహించామని, చట్ట వ్యతిరేక పనులకు, దొంగతనాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100/112 తెలియజేయాలని ప్రజలను కోరారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)